ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుంటాం...

వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

పెద్దమందడి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: ప్రజలనుండి వచ్చే ఫిర్యాదులను తక్షణం ఆయా శాఖల పరిధిలో పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామని జిల్లాకలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. గురువారం పెద్దమందడి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 2గంటల వరకు జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయంలోనే ఉండి ప్రజల నుండి ఫిర్యాదులు అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రజల నుండి భూ సమస్యలు, ఇతర సమస్యలపై అర్జీలు వచ్చాయని వాటిని ఆయా శాఖల అధికారులతో చర్చించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని, వాటిలో వరి ధాన్యం విక్రయించుకోవాలని కలెక్టర్ తెలిపారు. కంటి వెలుగు కేంద్రాల్లో ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు అందజేసినట్లు, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. పెద్దమందడి మండల కేంద్రంలో ఫిర్యాదులో స్వీకరించడంలో, వచ్చిన ఫిర్యాదులకు తక్షణం పరిష్కరించేలా ఆయా శాఖల అధికారులతో మాట్లాడినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంధ్య.ఎంపీడీఓ అష్జల్, అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులతో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ తేజస్

ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ఆల కృతజ్ఞతలు..

-పాల్గొన్న జిల్లా మంత్రి,ఎమ్మెల్యేలు

దేవరకద్ర,ఎప్రిల్ 27 ప్రభాతవార్త: హైద్రాబాద్‌లో బుధవారం రాత్రి ముఖ్యమంత్రికి కేసీఆర్‌కు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గానికి ఇటీవల 9 చెక్‌డ్యాంల నిర్మాణాల కోసం దాదాపు రూ.77 కోట్ల రూపాయలను మంజూరు చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యే ఆల ముఖ్యమంత్రికి కలసి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఇదే తరహాలో గతంలో దేవరకద్ర నియోజకరవర్గంలో రెండు పెద్ద వాగులపై నిర్మించిన 21 చెక్‌డ్యాంల మాదిరిగానే ఇప్పుడు కూడ కొత్త వాటిని కూడ త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకరావాలని ఎమ్మెల్యే ఆలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల జిల్లా మంత్రితో పాటు ఎమ్మెల్యేలతో కలసి ముఖ్యమంత్రికి పూలబొకెను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్,ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు గువ్వలబాలరాజ్,డాక్టర్ అబ్రహం,బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి మంత్రి,ఎమ్మెల్యేలతో కలసి పూలబొకె అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

30న కానిస్టేబుల్ అర్హత పరీక్ష..

- భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం:ఎస్పీ నరసింహ

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త: ఈనెల 30న జరిగే కానిస్టేబుల్ రాత పరీక్ష నిమిత్తం గురువారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అబ్జర్వర్లు, సూపరింటెండ్‌లకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 30న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరగనున్నట్లు తెలిపారు. పరీక్షకు జిల్లాలో 31 పరీక్షా కేంద్రాల్లో 14,388 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు పేర్కొన్నారు. ఈమేరకు పరీక్ష నిర్వహణకు పోలీస్ శాఖ తరఫున ఒక అదనపు ఎస్పీ, ముగ్గురు డీఎస్పీలు, 10మంది ఇన్‌స్పెక్టర్లు,40మందిది ఎస్సైలు, 200 మంది హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈమేరకు పరీక్ష నిర్వహణకు సంబంధించి పలు సూచనలు జారీ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నరసింహ

జిల్లా పురోహితులకు హైద్రాబాద్‌లో నంది పురస్కారాలు..!

- ఆది శంకరాచార్యుల జయంతిని పురస్కరించుకొని సన్మానాలు

- 8 మంది పుకోహితులకు సత్కారాలు

- పురస్కారాలు అందుకొన్న వారిలో దేవరకద్ర,గోపన్‌పల్లి పురోహితులు

దేవరకద్ర,ఎప్రిల్ 27 ప్రభాతవార్త: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 8 మంది పురోహితులు హైద్రాబాద్‌లో బుధవారం రాత్రి నంది పురస్కారాలను అందకొన్నారు. హైద్రాబాద్‌లోని తెలంగాణ సరస్వతి పరిషత్ భవనంలో శ్రీ త్రినయన సంస్కృతిక కళా నిలయం సేవా సంస్థ అధ్వర్య ంలో ఆది శంకరా చార్యుల జయంతిని పురస్కరించుకొని ఈ నంది పురస్కారాలు జరిగాయి. అర్చక పురహిత వృత్తిలో ఎన్కో ఒడిదుడుకులు ఉన్న ఈ సమాజంలో సర్వజనుల శ్రేయస్సును కోరుతూ, ప్రతినిత్యం ధైవారాధనలో ఉంటూ ప్రతి గ్రామంలో దేవుళ్ళకు నిత్య కైంకర్యాలు నిర్వహిస్తున్నందున ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి పురోహితులను సత్కరించారు. హిందూ మతం పరిరక్షణకై ముందు ఉండే ఈ అర్చకులను గుర్తించి ఈ సంస్థ ద్వారా పురోహితులకు ఈ నంది పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని జిల్లా జంగమ అర్చక పురోహిత సంఘం అధ్యక్షుడు కన్మనూర్ యం. సురేశ్‌కుమార్ స్వామి అధ్వర్యంలో పట్టణ జంగమ జమాజం అధ్యక్షుడు,న్యాయవాది ఆర్.రాజశేఖర్‌కు వీరశైవ హిందూ ధర్మ పరిరక్షణ సేవాసారథి అనే బిరుదుతో పాటు పురస్కారాన్ని అందజేశారు. అలాగే జంగమ అర్చక సంఘం ప్రధాన కార్యదర్శి ఎ.మల్లేశ్వర్,దేవరకద్ర మండలం గోపన్‌పల్లికి చెందిన మఠం సురేశ్‌స్వామి,దేవరకద్ర శ్రీ ఈశ్వర వీరప్పయ్యస్వామి దేవస్థానం అర్చకుడు యం.నాగభూషణం,హన్వాడ మల్లికార్జునస్వామి,టీడీ గుట్ట ఆంజనేయస్వామి దేవస్థానం అర్చకుడు చైతన్యస్వామి,వనపర్తి జే.ప్రకాశ్‌స్వామి,కాటవరం యం,శశాంక్‌స్వామి,రాచాల రవిశంకర్‌స్వామిలకు ఈ శంకర నంది పురస్కారాలను అందజేశారు.

హైద్రాబాద్‌లో నంది పురస్కారం అందుకొంటున్న అర్చకుడు మఠం సురేశ్‌స్వామి

అంతర్ రాష్ట్ర ముఠా గుట్టు రట్టుచేసిన పోలీసులు..

వాహనాల నకిలీ ఇన్సూరెన్స్‌లు, ఆర్సీలు,డ్రైవింగ్ లైసెన్స్‌లు

విక్రయిస్తున్న ముఠాను పట్టుకున్న పోలీసులు

ముఠా నాయకుడితో పాటు మరో 16 మంది, అరెస్టు పరారీలో కొందరు

లోగో డాక్యుమెంట్లు, రబ్బర్ స్టాంపులు,16 సెల్‌ఫోన్లు, ఒక కారుస్వాధీనం

గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త : విశ్వసనీయ సమాచారం మేరకు 26.4.2023 సాయంత్రం 6.30 గం.లకు అలంపూర్ సిఐ సూర్యనాయక్, ఉండవెల్లి ఎస్సై బాలరాజు బృందం అలంపూర్ చౌరస్తా, కర్నూల్ టౌన్‌కు చెందిన ముఠా నాయకుడు రామస్వామితో పాటు మరో పదహారు మందిని అదుపులోకి తీసుకుని వారి వద్దనుండి వివిధ నకిలీ డాక్యుమెంట్లు వాటిని తయారు చేయడానికి ఉపయోగించిన పరికరాలు అయిన కలర్ ప్రింటర్స్, రెండు ల్యాబ్‌టాప్‌లు, వివిధ కంపెనీల లోగో కలిగిన డాక్యుమెంట్లు, రబ్బర్ స్టాంప్స్, 16 సెల్‌ఫోన్లు, ఒకకారు స్వాధీనం చేసుకుని వారికి క్రైమ్ నంబర్ 43/2023 అండర్ సెక్షన్ 420,468,471,472,474 ఆర్/డబ్ల్యు 34 ఐపిసి, సెక్షన్ల కింద ఉండవెల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఎస్పీ సృజన వివరాల మేరకు 17 మంది నిందితులను అలంపూర్ చౌరస్తా, కర్నూల్ టౌన్‌లో అరెస్టు చేయడం జరిగిందన్నారు. అరెస్టు చేసిన 17మంది నిందితుల నుండి ఒకకారు, రెండు కలర్ ప్రింటర్లు, రెండు ల్యాప్ టాప్‌లు,నకిలీ ఆర్సీలు, ఇన్సూరెన్స్ కాగితాలు, వివిధ ఇన్సూరెన్స్ కంపెనీల లోగోలు కలిగిన డాక్యుమెంట్స్, స్టాంపులు, 16 సెల్‌ఫోన్లు నేరస్తుల నుండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రిమాండు నిమిత్తం అలంపూర్ కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. కేసును త్వరగా చేదించడంలో ప్రతిభ చూపిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ రిరివార్డుతో అభినందించారు. డీఎస్పీ ఎన్‌సిహెచ్ రంగస్వామి పర్యవేక్షణలో మానవీయ,సాంకేతిక కోణములో అలంపూర్ సిఐ, సూర్యనాయక్, ఎస్సై ఉండవెల్లి, బాలరాజు ఎస్సై అలంపూర్ మహెందర్ ఎస్సై కోదండపురం, వెంకటస్వామి ఎస్సై గద్వాల రూరల్, ఆనంద్, ఎస్సై ధరూర్, శేఖర్‌రెడ్డి, ఎస్సై అయిజ నరేష్, ఎస్సై రాజోలి కురుమయ్య, ఎఎస్సై ఉండవెల్లి, అయ్యన్న, హెడ్ కానిస్టేబుల్,ప్రసాద్, సిబ్బంది రవి, సిఐ ఆఫీస్ మస్తాన్, రవి, రవికుమార్,రాజశేఖర్, సంతోషమ్మ, మంజునాథ్, అబ్దుల్, నిరంజన్‌సాగర్, వెంకటరమణ, అశోక్, చంద్రబాబునాయుడు, ప్రవీణ్, ఐటికోర్ సిబ్బంది రాఘవేంద్ర అందరు కలిసి సాంకేతిక పరిజ్ఞానముతో కేసును చేదించినట్లు తెలిపారు.



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ సృజన

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



ఏప్రిల్ 30న ఛలో మహబూబ్‌నగర్..

- **నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేయండి**
- **డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి**

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త : ఒకరు మద్యం పేరుతో మరొకరు మతం పేరుతో నిరుద్యోగ యువతను మభ్యపెడుతూ పబ్బం గడుపుకుంటున్నారని యువత అప్రమత్తతో మేల్కోవాలని డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మహబూబ్‌నగర్‌లో ఏప్రిల్30న నిరుద్యోగ నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం నిర్వహించే ర్యాలీకి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఇంటికో ఉద్యోగం అని కేసీఆర్, ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు అంటూ మోడీ యువతకు ఆశలు చూపి ఓట్ల రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. కావునా ర్యాలీలో నిరుద్యోగులు, ఎన్ఎస్‌యూఐ సేవాదళ్,ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్యకర్తలు,బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ మహిళా కాంగ్రెస్ యూత్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అమ్మ నేను రాను..

సర్కారు దవాఖానాకు..!

మృతి చెందిన పసికందు

ఆసుపత్రి ముందు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

రహదారిపై తన వర్గీయులతో నిరసన వ్యక్తం చేస్తున్న శ్రీకాంత్ భీమా

- **తీరు మారని అచ్చంపేట దవాఖాన...**
- **ప్రసవానికి వస్తే ప్రాణాలు కోల్పోవాల్సిందేనా.!**
- **గర్భిణీని చేయి చేసుకున్న సిబ్బంది**
- **పసికందు మృతిపై విచారణ జరిపించాలి**
- **బీజేపీ నియోజకవర్గ నాయకులు శ్రీకాంత్ భీమా డిమాండ్**

అచ్చంపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: సర్కార్ దవాఖాన వైద్యం అంటేనే మహిళా, గర్భిణీ ప్రజల్లో భయాందోళనలు మొదలువుతున్నాయి. సుస్తి అయ్యిందని సర్కార్ దవాఖానాకు వెళ్తే సిబ్బందితో చిరాకులు పెట్టించుకొని చికిత్సలు చేయించుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. మారుమూల ప్రాంతాల్లో జీవిస్తున్న ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని అందించి ప్రజల ప్రాణాలను కాపాడుతున్నామని ప్రభుత్వాలు ప్రగల్భాలు పలుకుతున్నాయే తప్ప సర్కార్ దవాఖానాలో మాత్రం నాణ్యమైన వైద్యం అందక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న కూడా ఉన్నతస్థాయి అధికారులు, పాలకులకు కనిపించడం లేదా అని పలువురు విమర్శిస్తున్నారు. సర్కార్ దవాఖానాలో కాన్పులు చేయిస్తేనే ప్రభుత్వ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అందించే కేసీఆర్ కిట్, నగదు ప్రొత్సాహం అందుతుందనే పాలకులు, అధికారులు సభలు,సమావేశాల్లో గొంతు చించుకొని ప్రసంగాలు చేస్తున్నారు కానీ ఆచరణలో మాత్రం ఆ మడ దూరంలో ఉందని చెప్పవచ్చు. ఓ తల్లి ప్రసవ వేదనతో మరో బిడ్డకు జన్మనిస్తున్నాననే సంతోషంలో తాను పడుతున్న పురిటినొప్పులను భరిస్తూ వైద్యం చేసి తన, బిడ్డ ప్రాణాలను కాపాడాలని సర్కార్ దవాఖానాలో విధులు నిర్వర్తిస్తున్న వైద్యాధికారుల కాళ్లపై పడి వేడుకున్న గర్భిణీలకు మాత్రం కడుపు కోత మిగులుతుంది. గతంలోనే పలుమార్లు ప్రసవం కోసం వెళ్లిన గర్భిణీ లేదా పుట్టిన బిడ్డ పురిటిలోనే కళ్లు మూసిన సంఘటనలు చోటు చేసుకోవడంతో ప్రభుత్వాసుపత్రిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పలురుమార్లు పాలకులకు, ఉన్నతాధికారులకు విన్నవించిన కూడా ఈ ఆసుపత్రి పనితీరు మాత్రం యదావిధిగా కొనసాగుతుంది. విధులు నిర్వహిస్తున్న అధికారులకు పాలకుల అండదండలా లేక ఉన్నతాధికారుల ప్రొత్సహమో కానీ అభం శుభం తెలియని పసికందుల ప్రాణాలు పోవడం ఒక ఎత్తైతే బిడ్డకు జన్మనిచ్చి ఆ బిడ్డను అనాథలుగా చేసి మృతి చెందిన అభాగ్య తల్లులెందరో. ఇందుకు నిదర్శనం అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి. పదర మండలానికి చెందిన మంజుల అనే మహిళా గర్భిణీ ప్రసవం కోసం అచ్చంపేటలోని ప్రభుత్వాసుపత్రికి వెళ్లగా ఆ సమయంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ కృష్ణ, డాక్టర్ ప్రవంతితో పాటు నర్సులు కూడా సకాలంలో స్పందించకపోవడంతో గర్భిణీ ప్రసవ సమయంలో వైద్య సిబ్బంది మానసిక, శారీరక చిత్ర హింసలకు గురి చేసి శిశువు మృతికి కారణమయ్యారని, పసికందు మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అచ్చంపేట బీజేపీ నియోజకవర్గ నాయకులు శ్రీకాంత్ భీమా డిమాండ్ చేశారు. జిల్లా ఆసుపత్రి నుంచి రమేష్‌చంద్ర బుధవారం జరిగిన సంఘటనపై పూర్తి విచారణ చేపట్టడానికి ఆసుపత్రికి వచ్చినప్పటికి ఇలాంటి సంఘటనలు గతంలో ఎన్నో జరిగాయని, నేటికి జరుగుతునే ఉన్నాయని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అధికార రాజకీయ పార్టీలకు తలొగ్గి నిజాన్ని నీరుగార్చేందుకు ప్రయత్నం చేయకుండా విచారణ చేపట్టాలన్నారు. గురువారం సాయంత్రం వరకు పూర్తి విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బుధవారం రాత్రి ప్రసవం కోసం వచ్చిన మంజులకు పుట్టిన బిడ్డ మృతి చెందడంతో తీవ్ర ఆవేదనకు గురైన శ్రీకాంత్ భీమా తన వర్గీయులు, బాధితురాలి కుటుంబ సభ్యులతో కలిసి మంజులకు న్యాయం చేయాలని ధర్నా నిర్వహించారు.

గురువారం ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రజల ప్రాణాలతో ఎందుకు చెలగాటమాడుతున్నారని వారిపై మండిపడ్డారు. గతంలోనే ఎంతో మంది చికిత్స నిమిత్తం వచ్చి ప్రాణాలు కోల్పోయారని, ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్న సిబ్బందిలో మార్పు రాకపోవడమేమిటని శ్రీకాంత్ భీమా ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తమైతే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట అసెంబ్లీ కన్వీనర్ రేణయ్య, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు జానకి, నాయకులు బాలాజీ, నాగరాజు, గోపాల్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

తన కఠోర తపస్సుతో గంగను దివి నుండి భూమికి తీసుకువచ్చిన భగీరథుడు అందరివాడు...

భగీరథ చౌరస్తాలో భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: తన కఠోర తపస్సుతో గంగను దివినుండి భువికి తీసుకువచ్చిన భగీరథుడు అందరివాడని సగర సంఘం జిల్లా అధ్యక్షుడు మోడల తిరుపతయ్య సాగర్ అన్నారు. భగీరథ మహర్షి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగీరథుడు పట్టువదలని విక్రమార్కునిలాతన కఠోర దీక్షతో దివి తీసుకువచ్చాడని, దానికి మారుపేరుగా భగీరథ వంశీయులైన సగర వంశీయులు నిలిచారని అన్నారు. ప్రభుత్వం బీసీలో ఉన్న అన్ని కులాలకు అందించినట్లుగానే సగరులకు సైతం సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఇది వరకే సగరుల కోసం ఏర్పాటు చేసిన సగర ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని, 59జీఓ ను పున:పరిశీలించి, తూచా తప్పకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని ట్యాంక్ బండ్‌పై భగీరథ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సగరులు వేలాదిమంది ఉన్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని సగరులకు రాజకీయాల్లో ప్రాతినిధ్యంతో పాటు, జిల్లా కేంద్రంలోని సగర విద్యార్థులు చదువుకునేందుకు ప్రత్యేక వసతి గృహాన్ని ఏర్పాటుచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సగరఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీర్ల విష్ణు సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సత్యనారాయణ సాగర్, పట్టణ అధ్యక్షుడు మురళి సాగర్, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షుడు గుంటి వినోద్ సాగర్, సగర ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు సాగర్, ప్రధాన కార్యదర్శి రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు స్వామి సాగర్, పెబ్బేటి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు చీర్ల జనార్దన్, పట్టణ యువజన అధ్యక్షుడు మహేష్ సాగర్, మహిళ సంఘం అధ్యక్షురాలు చిలక జ్యోతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర్ల శ్రీనివాసులు ఆర్కే రవి, మర్రికుంట చంద్రయ్య, నాచనల్లి రాజు సాగర్, తదితరులు పాల్గొన్నారు.

పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న జిల్లా కలెక్టర్

కఠోర శ్రమచేసి పనులు సాధించేందుకు భగీరథ మహర్షిని ఆదర్శంగా తీసుకోవాలి : జిల్లా కలెక్టర్

గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త : కఠోర శ్రమచేసి పనులు సాధించేందుకు భగీరథ ప్రయత్నం చేస్తామని భగీరథ మహర్షిని ఆదర్శంగా తీసుకుని అనుకున్న పనులు సాధించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం గద్వాల సగర సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీ మహర్షి భగీరథ జయంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశం హాలులో ఏర్పాటు చేసిన భగీరథుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టుదలకు మారుపేరని, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని ఎవరైనా కఠోర శ్రమతో విజయం సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశామని భగీరథుడితో పోల్చుకుంటారని అన్నారు. సగర చక్రవర్తి వంశానికి చెందిన భగీరథుడు కఠోర శ్రమతో దివి నుండి భువికి గంగను రప్పించిన మహానుభావుడని అన్నారు. తమ పూర్వీకులైన సగరులకు ఉత్తమ గతులు కల్పించేటందుకై వైశాఖ శుద్ధ సప్తమినాడు దివి నుండి గంగను భువికి తీసుకువచ్చిన భగీరథ మహర్షి జన్మదిన వేడుకలను ప్రభుత్వ పరంగా నిర్వహించుకోవడం ఆనందదాయకం అన్నారు. భగీరథ జయంతిని తెలంగాణలోని అన్ని ప్రాంతాలలో నిర్వహిస్తున్నట్లు, ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిసి సంక్షేమశాఖ అధికారి శ్వేత ప్రియదర్శిని, డిపిఆర్‌ఓ చెన్నమ్మ, ఎఓ యాదగిరి, రాజు, మదన్‌మోహన్, గట్టు సర్పంచ్ ధనలక్ష్మి, జిల్లా అధ్యక్షుడు మిరపకాయల వెంకటేష్, జనరల్ సెక్రెటరీ వల్లూరి శేఖర్, కులసంఘం నాయకులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

రైసుమిల్లులపై ఎస్‌ఓటి పోలీసుల నిఘా..!

- **రేషన్ బియ్యం రీసైక్లింగ్‌పై రహస్యంగా సమాచారం సేకరణ..**
- **హైదరాబాద్ నుండి నేరుగా సివిల్ సప్లై గోదాములకు అక్రమ రవాణా..**
- **స్టేట్‌పూల్ బకాయిపడిన మిల్లుల పేరుతో గోదాములకు తరలింపు..**

జిల్లాలోని ఓ రైస్ మిల్లులో సివిల్ సప్లై గోదాముకు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన బియ్యం

వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: గుట్టుచప్పుడు కాకుండా రేషన్ బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్న వనపర్తి జిల్లాలోని కొన్ని రైస్ మిల్లులపై ఎస్‌ఓటీ పోలీసులు గట్టి నిఘా ఉంచినట్లు సమాచారం. గత 2020-21, 2021-22 సీజన్ లలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని జిల్లాలోని మిల్లులకు కేటాయించారు. ప్రభుత్వం మిల్లర్లకు సీఎంఆర్ కోసం ఇచ్చిన వరి ధాన్యాన్ని బయటకు విక్రయించిన మిల్లర్లు రీసైక్లింగ్ రేషన్ బియ్యం పై ఆధారపడి హైదరాబాద్ తో పాటు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి రేషన్ బియ్యాన్ని సేకరించి సివిల్ సప్లై గోదాములకు తరలిస్తున్న కొన్ని మిల్లులను గుర్తించి ఆ మిల్లులో ప్రభుత్వం ఇచ్చిన వరి ధాన్యం ఉందా...? లేదా జిల్లాలో ఏ రైస్ మిల్లులకు గోదాం పర్మిషన్ ఉంది. అట్టి గోదాముల్లో వరి ధాన్యం ఉందా లేదా అనే సమాచారిన్న సేకరించినట్లు తెలుస్తుంది. గత రెండు రోజుల క్రితం శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దగోల్కొండలో ఎస్‌ఓటీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో రాజ రాజేశ్వరి రైస్ మిల్లు నుండి మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్లకు చెందిన ఓ రైస్ మిల్ కు రేషన్ బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్నారనే పక్కా సమాచారంతో మంగళవారం రైస్ మిల్లుపై దాడి చేసి 450బస్తాల రేషన్ బియ్యాన్ని (22.50 టన్నులు) స్వాధీనం చేసుకున్నారు. సంబందిత రైస్ మిల్లు యజమాని పూడి ప్రవీణ్, లారీ డ్రైవర్, ఓనర్ జరూప్‌ల, లచ్చిరాములను పోలీసులు అరెస్టు చేశారు.

మరో ఇద్దరు రైస్ మిల్లుల యజమానులు పూరి నరేందర్, పూరి శ్రీకాంత్, లారీ డ్రైవర్ సేవ్యా పరారీలో ఉన్నట్లు ఎస్‌ఓటీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు. రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసు కొని శంషాబాద్ పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యా ప్తు జరుపుతున్నారు. ఇదే తరహాలో వనపర్తి జిల్లాలోని కొన్ని రైస్ మిల్లులు, ఒక బాయిల్డ్ మిల్లుకు ప్రభుత్వం కేటాయించిన వరి ధాన్యాన్ని ట్రాన్స్ఫర్ (బదలా యింపు) చేసుకొని స్టేట్‌పూల్ కింద బియ్యాన్ని సివిల్ సప్లై గోదాంలకు తరలిస్తున్నట్లు తెలుస్తుంది. స్టేట్ పూల్ కింద సివిల్ సప్లై గోదాములకు వచ్చే బియ్యాన్ని తీసుకోవడంలో టెక్నికల్ అధికారులు ఏమాత్రం నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదనే విమర్శలు ఉన్నాయి.

రీసైక్లింగ్ బియ్యం తరలించి ఖాళీగా మిల్లులో పడేసిన ప్లాస్టిక్ సంచులు

సివిల్ సప్లై గోదాముకు రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనం (ఫైల్)

అంధత్వ నియంత్రణే లక్ష్యంగా..

కంటి వెలుగు పథకం : కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త : రాష్ట్రంలో అంధత్వ నియంత్రణే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారని 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. గురువారం జడ్చర్ల మున్సిపాలిటీ 24వ వార్డులో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశానుసారం వార్డు కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలోని 18ఏండ్లు నిండిన వారందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలు పంపిణీ, అవసరమున్న వారికి ఆపరేషన్లు సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి చూపుతో బాధ పడుతున్న వారందరూ పరీక్షలు చేయించుకోవాలని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ సూచించారు. దేశంలో ఎక్కడ కూడా సామూహిక కంటి పరీక్షల నిర్వహణ లేదని, ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా పని చేస్తూ అందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నందకిషోర్‌గౌడ్, టీఆర్ఎస్ నాయకులు నర్సింగరావు, శ్యాం, సూర్యప్రకాశ్‌రెడ్డి , కాలనీవాసులు యాదయ్య,బురాన్,వేణు, అలివేలమ్మ,సీతమ్మ, చంద్రకళ, వార్డు ఆఫీసర్ రమేశ్ పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి

విద్యార్థులకు వర్క్‌షీట్‌ల అందజేత..

ఉట్కూర్,ఏప్రిల్ 27 ప్రభాతవార్త : ప్రాథమికోన్నత పాఠశాల నిడుగుర్తిలో విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగపర చుకునే విధంగా తరగతుల వారిగా వర్క్ షీట్లు తయారుచేసి అందించడం జరిగింది. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా వారి అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరచుకునే విధంగా ప్రతి విద్యార్థికి తరగతి వారిగా తెలుగు, ఆంగ్లం, గణితంకు సంబంధించిన కృత్య పత్రాలు ప్రత్యేకంగా రూపొందించి ప్రతి విద్యార్థికి ఇవ్వడం జరిగింది. తద్వారా విద్యార్థులు ఇంటి దగ్గరనే ఉండి రోజుకు ఒక్కో విషయానికి సంబంధించి ఒక్కపేజీ రాసే విధంగా ప్రత్యేకంగా తయారు చేయడం జరిగిందని ఇది విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలకు ప్రోత్సాహంగా, సులభంగా అర్థం చేసుకుని నేర్చుకునే విధంగా రూపొందించామని దీని ద్వారా వేసవి సెలవులలో కూడా విద్యకు ఎటువంటి ఆటంకం ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యాయులు వెంకటప్ప, ఆంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కృత్యపత్రాలు అందజేస్తున్న దృశ్యం

భూంపురం గ్రామం వరకు బిటి రోడ్డు మంజూరు..

ధరూర్,ఏప్రిల్ 27 ప్రభాతవార్త : గట్టు మండలం చిన్నోనిపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపుకు గురై కొత్త చిన్నోనిపల్లి గ్రామం ఆర్‌అండ్‌ఆర్ సెంటర్ నుండి అయిజ మండలం భూంపురం వరకు 2.7 కి.మీ. బిటి రోడ్డు నిర్మాణ పనులకు గాను 2.45 కోట్లు మంజూరైనట్లు ఎంపిపి తెలిపారు. ఈ రోడ్డు వలన గట్టు, అయిజ మండలాలకు వారధిగా ఉంటూ ఈ రోడ్డు మిట్టదొడ్డి, భీంపురం, అంతంపల్లి, లింగాపురం, చాగదోన, అటు ఆంధ్రప్రదేశ్ వెళ్లే నాగలదిన్నె బ్రిడ్జి వరకు కనెక్టివిటీగా ఉంటుందంటూ ఎంపిపి పేర్కొన్నారు. ఈ రోడ్డు ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు హనుమంతునాయుడు, చిన్నోనిపల్లి సర్పంచ్ ఉమాదేవి దేవేందర్, మిట్టదొడ్డి సర్పంచ్ షడ్రిక్, రాయపురం ఎంపిటిసి రంగస్వామి, మాజీ ఎంపిటిసి బుడ్డప్ప పాల్గొన్నారు.

బిటి రోడ్డు పనులు మంజూరైనట్లు వివరిస్తున్న ఎంపిపి

ఘనంగా ప్రారంభమైన శ్రీశేష దాసుల ఆరాధన..

మల్దకల్,ఏప్రిల్ 27 ప్రభాతవార్త : అర్జునాంశులు, ప్రముఖ కర్ణాటక వాగ్గేయకారుడు చింతరేవుల శ్రీ ఆంజనేయస్వామి ఆశీస్సులు అందుకుని మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తపమాచరించి తన మహిమలను చూపుతున్న శ్రీ శేషదాసుల 138వ ఆరాధన ఉత్సవాలు గురువారం మల్దకల్ శ్రీ శేషదాసుల సన్నిధానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం శ్రీశేషదాసుల బృందావనం దగ్గర దాసుల వంశీకులు దీరేంద్రదాస్, రాఘవేంద్రదాస్, విష్ణు, శేషగిరిరావుల ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం, అష్టోత్తర పారాయణం శ్రీ ధన్వంతరి హోమం నిర్వహించారు. అనంతరం భజన మండలి సభ్యులచే శ్రీహరి సంకీర్తనలు హరినామాలు ఆలపించారు. కార్యక్రమంలో దేవాలయ ఛైర్మన్ ప్రహ్లాద్‌రావు, భీమసేన చారి, మధుసూదనాచారి, రమేష్, రవి, మోహన్‌రావు, బాబురావు, అరవిందరావు పాల్గొన్నారు.

కొకుంట్లలో కొనసాగుతున్న గ్రామదేవతల ప్రథమ వార్షిక మహోత్సవాలు

దేవరకద్ర,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: కొకుంట్ల మండల కేంద్రంలో గ్రామదేవతల ప్రథమ వార్షిక మహోత్సవాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గ్రామంలో గురువారం బైండ్ల సోదరుల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కొకుంట్లలో బోడ్రాయి,పెద్దమ్మ,కోటమైసమ్మ,కర్రెమ్మ గ్రామ దేవతల ప్రథమ వార్షిక మహోత్సవాలు ఈ నెల 26న ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.భక్తి టీవి కోటీదీపోత్సవ ప్రధాన అర్చకుడు రేవల్లిరాజు శర్మ అధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి. అలాగే తదితర పూజలను కూడ నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

కొకుంట్లలో పూజలు చేస్తున్న భక్తులు

నేడు బోనాల వేడుకలు..

కొకుంట్లలో బోడ్రాయి,పెద్దమ్మ,కోటమైసమ్మ,కర్రెమ్మ గ్రామ దేవతల ప్రథమ వార్షిక మహోత్సవాలలో భాగంగా శుక్రవారం పెద్దమ్మతల్లి బోనాల వేడుకలను నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొంటారు.

రక్తదానం చేసి మరోప్రాణం కాపాడాలి..

అమరచింత,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం వల్ల మరోప్రాణం కాపాడడానికి రక్తదాన శిబిరాలు అవసరమని ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుండాలని అమరచింత మున్సిపల్ చైర్‌ఎర్సెన్ వి.మంగమ్మ అన్నారు. గురువారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన శబర్ నాథ్ గౌడ్, అక్షయ స్మారక రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శబర్‌నాథ్ గౌడ్, అక్షయ జ్ఞాపకార్థంగా సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులు కమలాకర్ గౌడ్, పురుషోత్తం గౌడ్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ సూగూరయ్య స్వామి, ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు, మున్సిపల్ కమీషనర్ మహ్మద్ ఖాజ, ఎస్.ఎ.రాజు, హెచ్‌బీ రాజేందర్ సింగ్, క్యామ భాస్కర్, నరసింహులు గౌడ్, రఫి, చిన్నబాలరాజు, నాగభూషణం గౌడ్, మాకం నరసింహులు, తాటికొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారికి పశంసాపత్రాలు అందజేస్తున్న ఎస్సై శివనాగేశ్వర్ నాయుడు

ఘనంగా శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు..

మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త : తన కఠోర తపస్సుతో గంగను దివినుండి భూమికి తీసుకువచ్చిన భగీరథుడు అందరివాడని మహబూబ్‌నగర్ జిల్లా సగర సంఘం అధ్యక్షులు, సర్పంచ్‌ల సంఘం జల్లా అధ్యక్షులు ప్రణీల్ చందర్ అన్నారు. వైశాఖ శుద్ధ సప్తమిని పురస్కరించుకుని గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగీరథ మహర్షి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, జిల్లా మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భగీరథుడు పట్టు వదలని విక్రమార్కునిలా తన కఠోర దీక్షతో దివినుండి భూమికి గంగను తీసుకువచ్చాడని, దానికి మారుపేరుగా, భగీరథ వంశీయులైన సగర వంవీయులు ఒక వృత్తి ఉందని, అయితే సగరుల ప్రధాన వృత్తి అయిన నిర్మాణ రంగంలో అన్ని కులాల వారు చేరటం వల్ల నిర్మాణ రంగంలో సగరులు రాణించలేకపోతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకుని సగరులకు ప్రత్యేక అవకాశాలు కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఇదివరకే సగరుల కోసం ఏర్పాటు చేసిన సగర ఫెడరేషన్‌ను బలోపేతం చేయాలని 59వ జిఓను పున: పరిశీలించి తుచ తప్పకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎలాంటి ఈఎంఐ, టెండర్లు లేకుండానే సగరులకు 50 లక్షల వరకు కాంట్రాక్టు పనులు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు.మహబూబ్‌నగర్ పట్టంలోని ట్యాంక్‌బండ్‌పై భగీరథ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సగరులు వేలాదిమంది ఉన్నారని, దీనిని దృష్టిలో ఉంచుకుని సగరులకు రాజకీయాలలో ప్రాతినిధ్యంతో పాటు జిల్లా కేంద్రంలో సగర విద్యార్థులు చదువుకునేందుకు ప్రత్యేక వసతి గృహాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు సగర మాట్లాడుతూ అన్నింటికి మూలం చదువు అని, అందువల్ల సగర కులస్తులు వారిపిల్లలను బాగా చదివించాలని కోరారు. మూసపేట జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, సగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యం, సగర సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రేమ్‌సాగర్, మహిళా అధ్యక్షురాలు పద్మావతి సగర, సర్పంచ్‌ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ సగర, రవి, సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. సమావేశానికి జిలాన బిసి సంక్షేమ అధికారిణి ఇందిర అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సగర సంఘం గౌరవ అధ్యక్షులు సి.జి గోవర్ధన్ సగర, బుడ్డన్న సగర తదితరులు పాల్గొన్నారు.

భగీరథుడు అందరివాడు:సగర సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణీల్ చందర్

సమావేశంలో మాట్లాడుతున్న సగర సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణీల్ చందర్

హాజరైన సగర సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు

వ్యవసాయ మార్కెట్‌లో నిలిచిపోయిన వరి కొనుగోలు...

వనపర్తిటౌన్,ఏప్రిల్27 ప్రభాతవార్త: వనపర్తి వ్యవసాయ మార్కెట్‌లో వరి కొనుగోలు నిలిచిపోయిందని జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి అన్నారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్ ను అదేవిధంగా చిట్యాల ఐకెపి సెంటర్ ను మెప్మాసెంటర్ ను, చిన్నగుంటపల్లి దగ్గర ఉన్న ఐకెపి సెంటర్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వనపర్తి వ్యవసాయ మార్కెట్ కు వడ్లు తెచ్చి 10రోజులు అవుతున్న నేటి వరకు తేమశాతం 12.13 ఉన్న కొనుగోలు కావడం లేదని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన కొంతమంది రైతుల వడ్లు కాంటా చేసిన లారీల సమస్యల వల్ల కాంటాలే వేయడం లేదని రైతులు వాపోతున్నారని ఆయన తెలిపారు. రైతులు సుమారు 5నెలలు శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక పండించిన పంటలు అమ్ముకునే వరకు ప్రకృతి వైపరిత్యా అకాల వర్షాల వల్ల రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల దగ్గర 41కేజీ250గ్రాములు, ఇంకా కొన్ని కొనుగోలు కేంద్రాల దగ్గర 4అకేజీ200గ్రామాలు కాంటా వేస్తున్నారని, ప్రభుత్వ అధికారులు 41కేజీ కాంట వేయాలని చెప్పినా కూడా కొనుగోలు కేంద్రాల వారు మాత్రం అధిక తూకాలు వేస్తూ రైతులను నట్టేట ముంచేస్తున్నారని అన్నారు. 41కేజీ మాత్రమే కాంటవేయాలని మాట్లాడితే రైస్ మిల్లువారు దింపుకోవడం లేదని చెబుతున్నారు. అధికారులు స్పందించి ఏ రైస్ మిల్లు వారైతే కొనుగోలు కేంద్రాల వారిని సతాయిస్తే వారి పై చర్యలు తీసుకోవాలని, రైతులు ఏ కొనుగోలు కేంద్రంలోనైనా ఒక బ్యాగుకి41 కేజీలు మాత్రమే కాంట వేయించుకోవాలని సెంటర్ వాళ్లు వినకపోతే అధికారులకు కంప్లెంయింట్ చేయాలని, రైతులను మోసం చేసే కొన్ని సెంటర్‌ల వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కొందరు అధికారుల ఫోన్ నెంబర్లు కొనుగోలు కేంద్రాల దగ్గర ప్లెక్సీపై ఏర్పాటు చేయాలని, తేమశాతం వచ్చిన వడ్లను తక్షణమే కొనుగోలు చేయాలని, లారీల సమస్య లేకుండా చూడాలని లేనిపక్షంలో పెద్దఎత్తున రైతులను సమకూర్చి ధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు విష్ణు, మహేష్,శ్రీను, రాము, తిరుపతయ్య, రాములు, నరసింహ, కురుమూర్తి తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల దగ్గర రైతులతో మాట్లాడుతున్న పరమేశ్వర చారి

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త : అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి అన్నారు. జడ్చర్ల మండలంలోని చర్లపల్లిలో వర్షానికి మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులను ఓదార్చారు. ఓ వైపు పంట నష్టపోయి రైతులు ఆందోళన చెందుతుంటే మరోవైపు బీఆర్ఎస్ నాయకులు మాత్రం పార్టీ సమావేశాలు నిర్వహిస్తూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కేంద్రం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజనా పథకాన్ని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయకుండా రైతులను ఆదుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఎకరాలకు రూ.30వేలు పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ నాయకురాలు బాలాత్రిపుర సుందరి రైతులను ఆదుకోకపోతు బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని చెప్పారు. వారివెంట కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నర్సింహులు, మురళి, జిల్లా అధికార ప్రతినిధి బుక్క నవీన్, జిల్లా కోశాధికారి బాలస్వామి,జిల్లా కార్యవర్గ సభ్యుడు మధు,పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకట్, దళిత మోర్చా నాయకుడు జగదీశ్, గౌరీ పాల్గొన్నారు.



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న వీరబ్రహ్మచారి, నాయకులు

లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా అంబదాస్‌రావు

మక్తల్,ఏప్రిల్ 27 ప్రభాతవార్త : 2023,24 సంవత్సరానికి లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా అంబదాస్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం రాత్రి జరిగిన బివోడి సమావేశం, ఎన్నిక ప్రక్రియలో భాగంగా లయన్స్ సభ్యులందరూ అంబదాస్‌ను ముక్తకంఠతో అధ్యక్షుడిగా ఎంపిక చేశారు. గత మూడు సంవత్సరం నుండి కోశాధికారిగా క్లబ్‌కు తన సేవలందిస్తూ రీజన్, డిస్టిక్‌లో ఉత్తమ కోశాధికారి అవార్డులను అందుకున్న బి. అంబదాస్‌రావు సేవలను గుర్తించి చార్టర్ లయన్ బి. చంద్రకాంత్‌గౌడ్ ఎన్నికల అధికారి వ్యవహరించగా ఆయన ఆధ్వర్యంలో బి. అంబదాస్‌రావును క్లబ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అంబదాస్‌రావు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకం వమ్ము చేయకుండా సభ్యుల సహకారంతో చక్కటి సేవా కార్యక్రమాలు నిర్వహించి, క్లబ్‌పేరు ప్రతిష్ఠలను పెంపొందిస్తానని, అదేవిధంగా లయన్ సభ్యులందరు తనను ఏకగ్రీవంగా అధ్యక్ష స్థానానికి ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ప్రస్తుత అధ్యక్షుడు ఎల్ఎన్ఎస్ జైపాల్‌రెడ్డి, కార్యదర్శి డివిచారి, కోశాధికారి అంజన్‌ప్రసాద్, జోన్ ఛైర్‌పర్సన్ రమేష్‌రావు, లయన్ సభ్యులు డి. బసవరాజు, కొండయ్య, శ్రీనివాస్, రవికుమార్, జైపాల్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, నాగరాజు,కావలి తాయప్ప,సత్యనారాయణ, శ్రీనివాసులు, కట్ట వెంకటేష్, అరుణ, సుజాత, జయశ్రీ, అంజిరెడ్డి, మామిళ్ల పృథ్విరాజ్, కె. వెంకటయ్య పాల్గొన్నారు.

అంబదాస్‌రావు

చెక్‌పోస్టు దగ్గర ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా

తనిఖీ నిర్వహించాలి:డీఎస్పీ కె.సత్యనారాయణ

మక్తల్,ఏప్రిల్ 27 ప్రభాతవార్త : కర్ణాటక రాష్ట్రం నుండి జిల్లాలోకి వరిధాన్యం రాకుండా కర్ణాటక రాష్ట్రంలో త్వరలో శాసనసభ సాధారణ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు గురువారం కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో కృష్ణ బ్రిడ్జి దగ్గర ఏర్పాటు చేసిన బోర్డర్ చెక్‌పోస్టును డిఎస్పీ కె. సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేసి సరిహద్దుల్లో వచ్చిపోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని డీఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ చెక్‌పోస్టులో ఉన్న పోలీస్ అధికారులు సిబ్బంది, రెవెన్యూ అధికారులు అందరు అప్రమత్తంగా ఉండాలని 24/7 విధులు నిర్వర్తిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వాటి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని, కర్ణాటక నుండి వరిధాన్యం తెలంగాణ రాష్ట్రం నారాయణపేట జిల్లాకు రాకుండా చూడాలని కర్ణాటక ఎన్నికల సందర్భంగా అక్రమంగా మద్యం, డబ్బు, చీరలు మొదలగు రవాణా జరక్కుండా చూడాలని తెలిపారు. చెక్‌పోస్టు దగ్గర పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ సూచించారు. చెక్‌పోస్టు దగనగర ఉన్న పోలీస్ అధికారులు సిబ్బంది అవసరాలు భోజనం, నీరు మొదలగు వాటిని ఏర్పాటు చేయాలని ఎస్సైకి సూచించారు. ఎస్సై విజయభాస్కర్,ఎఎస్సైలు, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

చెక్‌పోస్టును పరిశీలిస్తున్న డీఎస్పీ

రేషన్ డీలర్ల ప్రభుత్వ వేతనం

అందించాలి: మండల అధ్యక్షులు జంగయ్య

వెల్దండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:రేషన్ డీలర్లకు ప్రభుత్వం గౌరవ వేతనం అందించాలని రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు జంగయ్య అన్నారు. రేషన్ డీలర్ల ఐక్య కార్యచరణ కమిటీ సమావేశానికి వెల్దండ మండలం నుంచి రేషన్ డీలర్లు తరలివెళ్లారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వం డీలర్లకు నామమాత్రపు కమీషన్ల స్థానంలో గౌరవ వేతనం అందించాలని, రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు రామస్వామిగౌడ్, జగదీశ్వర్, కుచేలుడు, వెంకటయ్య, శేఖర్, శ్రీనివాసులు, విజయ్ తదితరులు ఉన్నారు.

రేషన్ డీలర్ల ఐక్య కార్యచరణ కమిటీ సమావేశానికి తరలివెళ్తున్న నాయకులు

ముత్యాలంపల్లిలో స్వర్ణోత్సవాలు ప్రారంభం

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త : భూత్పూర్ మండలం పోతులమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని ముత్యాలంపల్లిలో వెలసిన శ్రీ సీతారామాంజనేయ ఆశ్రమం స్థాపించి 51 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 30వరకు నాలుగు రోజులపాటు జరిగే స్వర్ణ ఉత్సవాలు గురువారం ప్రారంభమైనట్లు ఆశ్రమ అధ్యక్షుడు వెంకట్ చరణ్ బ్రహ్మచారి తెలిపారు. తొలిరోజు గణపతి పూజ, గణపతి హోమం నిర్వహించారు. స్వర్ణ ఉత్సవాలు ఆశ్రమ పీఠాధిపతి తిరుపతి తీర్థనందస్వామి అధ్యక్షతన జరుపుతున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా కాకినాడ శ్రీ పీఠం మఠాధిపతి శ్రీ పరిపూర్ణనంద సరస్వతి స్వామి శత చండీయాగం ప్రారంభిస్తారని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీతారామాంజనేయ స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మి

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త : దాతలు సేవా గుణాన్ని చాటుకుంటూ స్ఫూర్తిగా నిలువాలని మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పాతబజార్ గాంధీ చౌరస్తా వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. దాతలు ముందుకొచ్చి మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రయాణికులు, బాటసారుల దాహార్తిని తీర్చాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉమాశంకర్ గౌడ్, సుంకసారి రమేశ్,బుక్క మహేశ్,బీఆర్ఎస్ నాయకులు దోరెపల్లి రవీందర్, టైగర్ నర్సింహులు,కోనేటి నర్సింహులు, ఆనంద్ పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ సెలబ్రేటింగ్ డే..

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త : జడ్చర్ల మండలపరిధిలోని మాచారం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. 0-5 సంవత్సరాల పిల్లలకు అందించే సేవలు, పిల్లలకు ఏమైనా లోపాలు, నైపుణ్యాలను గుర్తించి ప్రీ స్కూల్ సర్టిఫికెట్ అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్ర మంలో డిప్యూటీ సర్పంచ్ చిన్నారపల్లి రవి, ఐసీడీఎస్ సీడీపీవో మెహరున్నీ సాబేగం, సూపర్‌వైజర్ పద్మాంజలి, అంగన్‌వాడీ టీచర్లు రేణుక, చంద్రకళ, విజయలక్ష్మి చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొకుంట్లలో వ్యక్తి అదృశ్యం పై కేసునమోదు

దేవరకద్ర,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: కొకుంట్లలో ఓ వ్యక్తి అదృశ్యంపై గురువారం పోలీసులు కేసునమోదు చేశారు. ఎస్ఐ వెంకటేశ్ కథనం ప్రకారం వివరాలు ఈ విదంగా ఉన్నాయి. కొకుంట్ల గ్రామానికి చెందిన జల్లనాగన్న (55)గత 13 ఏళ్ళ క్రితం ఇంటి నుండి వెళ్ళిపోయాడు. అప్పటి నుండి ఇంత వరకు ఇంటికి రాకుండా కనిపించకుండా వెళ్ళిపోయాడు.దీంతో జల్లనాగన్న కుమారుడు జల్ల అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చెసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్ తెలిపారు.

105వ బూత్ అధ్యక్షుడిగా మహేష్..

వనపర్తి టౌన్,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలోని గాంధీనగర్ లో 105 బూత్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఓబీసీ మచ్చ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు పిక్కిలి రాములు, యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రాజశేఖర్ గౌడ్‌లు పాల్గొని బూత్ అధ్యక్షునిగా మహేష్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్

ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

వనపర్తి టౌన్,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలి టెక్నిక్ కళాశాలలో భగీరథ జయంతిని టీజేఎసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ ఎన్ని కష్టాలు ఎదురైన పట్టిన పట్టు వదలకుండా కార్యాన్ని సాధించడానికి భగీరథ ప్రయత్నం చేయాలని అంటారని ఆయన తెలిపారు. భగీరథుడు తన పూర్వీకులకు ఉత్తమ గతులను కల్పించడానికి కటోరమైన తపస్సు చేసి బ్రహ్మను, గంగను, శివున్ని మెప్పించి దివి నుండి భేవికి గంగను రప్పించేలా తపస్సు చేశాడని ఆయన తెలిపారు. ఈ సమాజం మనుషులు తోటి వ్యక్తి అభివృద్ధి లోకి తీసుకురావాడానికి సహాయ సహకారాలు అందించాలని, గౌతమ బుద్ధుడు, భక్త కబీర్ మహాత్మ, జ్యోతిబాపూలే, సావిత్రి బాయి పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, సంతు గాడ్గే, బాబా సంతోష్ సేవాలాల్ మహారాజ్, వీరబ్రహ్మేంద్ర స్వామి, పెరియార్,రామస్వామి, నాయకర్,నారాయణ,గుళ్ల స్ఫూర్తితో విద్యాభివృద్ధి లోనూ, ఆర్థికాభివృద్ధిలో దళితబహుజన వర్గాల చైతన్యం కోసం కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజాచారి, కవి గాయకుడు విభూది ఈశ్వర్,బండలయ్య, గంధం ఆంజనేయులు, గంగాధరచారి, శివకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవరకద్ర,ఎప్రిల్ 27 ప్రభాతవార్త: కౌకుంట్ల మండలం పేరూర్‌లో గురువారం భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సగర సంఘం భవనంలో వైశాఖ శుద్ధ సప్తమి సందర్భంగా సకల కుల గురువు భగీరథ మహర్షి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగాభగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సగరసంఘం ఉపాధ్యక్షుడు ఆర్‌సి.శ్రీనివాస్,గ్రామ సంఘం అధ్యక్షుడు చిలుకఆంజనేయులు,ఉపాధ్యక్షుడు నాగరాల ఆంజనేయులు యం.సతీష్‌సాగర్,ఆర్‌బి.సత్యనారాయణ,గోపాల్,వెంకటయ్య,సత్యనారాయణ,మాజీ సర్పంచ్ కృష్ణయ్య,కిషోర్‌కుమార్,లక్ష్మయ్యలతో పాటు సగర సంఘం సభ్యులు,గ్రామస్థులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

భగీరథ మహర్షి చిత్రపటానికి నివాళిఅర్పిస్తున్న దృశ్యం

అయిజ,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: మండల పరిధిలోని బింగిదొడ్డి గ్రామంలో గురువారం శ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో గల భగీరథ దేవాలయంలో భగీరథ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సగర సంఘం సభ్యులు, నాయకులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో సగర సంఘం నాయకులు మాజీ సర్పంచ్ దొడ్డప్ప,ఎంపిటిసి చిన్నరాముడు, సగర సంఘం జిల్లా అధ్యక్షులు మిరపకాయల వెంకటేష్, నరసింహులు, వీరేష్ భీమేష్‌లతో పాటు గ్రామ సగర సంఘం సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

ధరూర్,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని పాతగేరు వద్ద సగర కుల సంఘం ఆధ్వర్యంలో సగరులు భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి పాలొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి కొరతతో ఇబ్బంది పడుతున్న ప్రాణికోటి కష్టాలు తీర్చి మహనీయుడు భగీరథ మహర్షి అని మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో రవిసాగర్, బండి తిమ్మప్ప,సవారన్న,సురేష్, వెంకటేష్, రవి,వీరేష్,వెంకటేష్, పరుశ, తిరుమలేష్, నర్సప్ప, హన్మేష్ పాల్గొన్నారు.

భగీరథ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న గ్రామస్థులు

శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

భగీరథ మహర్షి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

నేటి నుంచి సమ్మెలో పాల్గొనున్న పంచాయతీ కార్యదర్శులు

వెల్దండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేటి నుంచి సమ్మెలో పాల్గొనున్నట్లు పంచాయతీ కార్యదర్శులు ఫయాజ్, సురేందర్‌రెడ్డిలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పాలనలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమైందని, సమ్మెలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొనుండటంతో అభివృద్ధి కుంటు పడే అవకాశం ఉందని, అసెంబ్లీ వేధిక సీఎం కేసీఆర్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె బాట పట్టనున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సమ్మె బాటపై కలెక్టర్‌కు వినతి పత్రం అందించినట్లు పేర్కొన్నారు.పంచాయతీ కార్యదర్శులు సమ్మెలో పాల్గొననుండటంతో వారి స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు ఎలాంటి ఉత్తర్వులు అందలేదని ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు.

కొత్తకోట నూతన ఎస్సైగా మంజునాథ్‌రెడ్డి

ఎస్సైని శాలువాతో సత్కరిస్తున్న జడ్పీ వైస్ ఛైర్మన్, మున్సిపల్ వైస్ ఛైర్మన్

కొత్తకోట,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: కొత్తకోట ఎస్సైగా బాద్యతలు స్వీకరించిన ఎస్సై మంజునాథ్ రెడ్డిని గురువారం జడ్పీ వైస్ ఛైర్మెన్ వామన్‌గౌడ్, మున్సిపల్ ఛైర్‌పర్సెన్ సుకేశిని, సీడీసీ ఛైర్మెన్ చెన్నకేశవ రెడ్డి, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్లు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సంధ్య రవీందర్ రెడ్డి, ఖాజామైనుద్దీన్, రామ్మోహన్ రెడ్డి,తిరుపతయ్య, రాములు యాదవ్,కో ఆప్షన్ సభ్యులు వహీద్, వసీం, జగన్మోహన్‌రెడ్డి, అస్కని శ్రీను, యాదయ్య సాగర్, తదితరులు ఉన్నారు.

వల్లభాపురంలో కంటి వెలుగు కార్యక్రమం

వీపనగండ్ల,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం వల్లభాపురం గ్రామంలో డా.వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కథలప్ప, గ్రామ సర్పంచ్ రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామంలో 3రోజుల పాటు కంటి వెలుగు కార్య క్రమం ఉంటుందని, ఈ కార్యక్రమాన్ని ప్రజలందరు ఉపయోగించుకోవా లని డా.వంశీకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో క్యాంపుఆఫీసర్ డా.వినీల, ఆప్తోమెట్రిస్ట్ కృష్ణయ్య, సూపర్‌వైజర్ విజయ కుమారి,గీత, అరుణ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లులు పాల్గొన్నారు.

ఖిల్లాలో గుర్తు తెలియని శవం..

ఖిల్లాఘణపురం,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: జల్లాఘణపురం మండల పరిధిలోని ఈర్లతాండా లోని నల్లగుట్ట దగ్గర గుర్తు తెలియని ఒక మగశవం ఉందని బాటసారులు గురువారం మండల పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలించారు. అనంతరం ఎస్సై శ్రీహరి విలేకరులతో మాట్లాడుతూ గురువారం ఉదయం ఈర్లతాండా వాసులు సమాచారం ఇచ్చారని, అది మగ శవం అని, ఇతని వయస్సు 55 నుండి 60 సంవత్సరాలు ఉండవచ్చునని తెలిపారు. శవానికి కుడి వైపు కంటి పక్కన కణతకు సర్జరీ అయ్యి చిన్న స్క్రూలు వేసి ఉందని, మోటు చెప్పులు ఉన్నట్లు గుర్తించామని ఆయన తెలిపారు. ఈ శవం నల్లగుట్ట, ఈర్లతాండా గ్రామపంచాయితీ, జల్లాఘణపురం మండలంలో ఉందని, ఈశవాన్ని ఎవరైనా గుర్తుపడితే 8712670622, 9440123236 అను ఘణపురం పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

నిరుపేద కుటుంబానికి అండా కెఎంఆర్

ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

మహ్మదాబాద్,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: మహ్మదాబాద్ మండలం గాదిర్యాల గ్రామంలో వడ్ల సుజాత మరణించగా, మరణవార్త తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి తాను అందుబాటులో లేకపోవడంతో గ్రామ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి ద్వారా ఐదువేల రూపాయలు గ్రామ బిఆర్ఎస్ నాయకులు అంజనాచారి, గొల్ల గోపాల్, ఎంపిటిసి కోట్ల రాములమ్మ, గ్రామ సర్పంచ్ వెంకటరామిరెడ్డి రూ.6 వేలు మొత్తం 11 వేలు, బాధిత కుటుంబానికి ఆర్థిక హాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి కోట్ల రాములమ్మ, గ్రామ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు హనుమంతుగౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ అంజిలమ్మ,శంకరయ్య, ఎంపిటిసి కోట్లరాములమ్మ, ఉపసర్పంచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన బీజేపీ నాయకులు

వనపర్తి రూరల్,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: వనపర్తి మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో రైతు గొల్ల చంద్రయ్య గడ్డివాము కాలిపోవడంతో బీజేపీ పార్టీ అనుజ్ఞారెడ్డి రూ.5వేల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు చంద్రయ్య బీజేపీ నాయకులకు కృతజతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రామ అధ్యక్షుడు బి.గాంధీ, యూత్ ప్రెసిడెంట్ బి.నరేష్, కె.మనోహర్, జి.రమేష్, డి.రాజశేఖర్, గణేష్, ఎం.కురుమయ్య, మన్నెం,భాస్కర్,గిరి, విజయ్, బాలకృష్ణ, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

జెపిఎస్, ఓపిఎస్‌ల క్రమబద్ధీకరణకై పంచాయతీరాజ్‌శాఖ మంత్రికి ఎమ్మెల్యే వినతి

గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును మినిస్టర్ క్వార్టర్స్, హైదరాబాద్‌లో కలిసి పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి వివరించి ఈ క్రింద వాటిపై మెమోరాండం అందించారు.జెపిఎస్‌లను వెంటనే క్రమబద్ధీకరణ చేయాలని, జెపిఎస్‌ల ప్రొబేషరీ పీరియడ్‌ను సర్వీస్ పీరియడ్‌గా గుర్తించాలని, ఓపిఎస్‌లను క్రమబద్ధీకరణ చేయటం, సర్వీస్‌లో చనిపోయిన జెపిఎస్, ఓపిఎస్‌ల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఈ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

రెండో విడత గొర్రెల పంపిణీపై సమీక్షా సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న పశువైద్యాధికారి శ్యాంసుందర్

వెల్దండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల విడత రెండవ పంపిణీ సన్నాహక సమావేశాన్ని పశువైద్యశాలలో పశువైద్యాధికారి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమీక్షా సమావేశానికి వివిధ గ్రామాల గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు హజరయ్యారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి శ్యాంసుందర్ మాట్లాడుతూ రైతులకు పథకంలో భాగంగా ధృవీకరణ పత్రం, బ్యాంక్ ఖాతా, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్‌కార్డు, ఆయా గ్రామాల అధ్యక్షులకు తెలియజేయాలని అందించారు. కార్యక్రమంలో మండల గొర్రెల కాపరుల అధ్యక్షులు రాజుయాదవ్, గుత్తి వెంకటయ్య,తంబాలు, పర్వతాలు,కృష్ణయ్య, తానేష్, రవీందర్,శ్రీనివాస్,దశరథ్, లవకుశ, మల్లేష్, కొండల్, జంగయ్య, సాయిలు తదితరులు ఉన్నారు.

విశారదన్ మహారాజ్ పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేద్దాం

ముగింపు పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

వెల్దండ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: దళితశక్తి ప్రొగ్రామ్ డాక్టర్ విశారదన్ మహారాజ్ 10వేలు కిలో మీటర్ల పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేద్దామని శంకర్ మహారాజ్, శివప్రసాద్‌లు అన్నారు. మండల కేంద్రంలో పాదయాత్ర ముగింపు సభ కరపత్రాలను మండల అధ్యక్షులు శశికుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం డీఎస్పీ ఆధ్వర్యంలో 3కోట్ల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యస్థాపనకై 10వేలు కిలో మీటర్ల స్వరాజ్య పాదయాత్ర గత సంవత్సరం మార్చి 15న కల్వకుర్తి నుంచి ప్రారంభమైందని, స్వరాజ్య పాదయాత్ర స్వధర్మం,స్వశక్తితో స్వరాజ్యం కోసం కొనసాగిన ఖాళీ నడక 3వేల గ్రామాలు, 300 గ్రామాలు, 33 జిల్లాలను దాటి 412 రోజుల పాటు కొనసాగి 10వేల కిలో మీటర్ల సుదీర్ఘ పాదయాత్ర ఏప్రిల్ 30 నాటికి పూర్తవుతుందని, ఎల్బీ నగర్ క్రీడా మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, కార్యక్రమానికి పెద్ద ఎత్తున హజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సైదులు శివప్రసాద్, రమేష్, సురేష్, శేఖర్, కృష్ణతో పాటు తదితరులు ఉన్నారు.

వేసవి సంగీత నృత్య శిక్షణ శిబిరం ప్రారంభం

నృత్య శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: స్వర్ణభారతి కళానిలయం ఆధ్వర్యంలో స్థానిక విజడమ్ స్కూల్‌లో గురువారం వేసవి సంగీత నృత్య శిక్షణ శిబిరాన్ని కల్వకుర్తి మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం, మార్కెట్ కమిటీ ఛైర్మన్ డైరెక్టర్ సింగం విజయ్‌గౌడ్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్‌ఛైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ చిన్నారులు వేసవి సెలవులను వృథా చేయకుండా శిబిరంలో చేరి కళా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తద్వారా శారీరక ధృడత్వం మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.35 రోజుల పాటు కొనసాగే శిబిరంలో కూచిపూడి, జానపద, ప్రాశ్చాత్య నృత్యాలతో పాటు లలిత, జానపద సంగీతం మరియు సంగీత వాయిధ్యాలు కీ బోర్డు, తబలా, డోలక్ డప్పు రిధమ్ ప్యాడ్‌లలో శిక్షణ ఇచ్చి శిబిరం ముగింపు రోజున 16వ వార్షికోత్సవం సందర్భంగా చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుందని సంస్థ బాధ్యులు నారోజు మోహన్ తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ షాహేద్, కల్వకుర్తి వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, నాయకులు చెన్నకేశవులు, బాలయ్య, రవీందర్, ముజీబ్, సంస్థ నిర్వాహకులు రామకృష్ణ, నరేష్‌చారి, ఎల్.శేఖర్, అరుణ్, శ్రీనయ్య, విక్రమ్, శివప్రసాద్, జీవిత తదితరులు ఉన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

వీపనగండ్ల,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: మండల కేంద్రంలో నేడు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కథలప్ప తెలిపారు. మండల సర్వసభ్య సమావేశంలో మండల అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలు, చేపట్టబోయే కార్యక్రమాలు, ఉపాధిహామీ పనుల వివరాలు తదితర విషయాలు సర్వసభ్య సమావేశంలో చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వర్ రావు, ఎంపీటీసీ లు, గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

29న జన జాతర సభను విజయవంతం చేయండి

వనపర్తి టౌన్,ఏప్రిల్27 ప్రభాతవార్త: ఈనెల 29న కెవిపిఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రం దగ్గర జ్యోతిబాపూలే, అంబేద్కర్ రాష్ట్రస్థాయి జన జాతర సభను విజయవంతం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యపు రాధాకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని స్థానిక సీఐటీయు కార్యాలయం దగ్గర కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల జయంతులను, రాష్ట్రంలోని రిజర్వేషన్, బీసీ కులగణన సామాజిక న్యాయం సాధనకై, మనువాదన్ని మట్టుపెడదాం, రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో పూలే, అంబేద్కర్ సందేశ్ బైక్ యాత్రలను నిర్వహించామని, ప్రజలను చైతన్యం చేయడానికై జన జాతర లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వనపర్తి జిల్లా జన జాతర ఈనెల 28న రేమొద్దుల గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ నాయకులు దేవేందర్, యుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవిప్రసాద్,వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజు, ఆంజనేయులు,జెవివి నాయకులు జితేందర్,సీఐటీయు నాయకులు రాజు, ఆంజనేయులు, రైతు సంఘం నాయకులు బాలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న కెవిపిఎస్ నాయకులు

మృతుల కుటుంబాలకు మేఘారెడ్డి ఆర్థిక సాయం

గట్లకానాపురంలో మేకల నర్సింహ సోదరుడికి ఆర్థిక సహాయం అందజేస్తున్న టీఎంఆర్ యువసేన నాయకులు

పెద్దమందడి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: మండల పరిధిలోని గట్లకానాపురం,చిన్నమందడి గ్రామాల్లోఅనారోగ్యంతో మృతి చెందిన మేకల నర్సింహ, రామలక్ష్మమ్మల కుటుంబాలకు పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి ఒక్కో కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. గట్లకానాపురం గ్రామానికి చెందిన నర్సింహ గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై గురువారం మృతి చెందాడు. విషయాన్ని టీఎంఆర్ యువజన సంఘం సభ్యులు ఎంపీపీ మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ఎంపీపీ రూ.5వేలను పంపించారు. స్థానిక ఎంఎంటీసీ దామోదర్,మాజీ సర్పంచ్ చింతకాయల వెంకటేష్, టీఎంఆర్ యువసేన సభ్యులునందిపేట తిరుపతయ్య యాదవ్, పిడుగు మహేష్, మేకల వెంకటయ్య, దేవేందర్‌గౌడ్, తదితరులు మృతుని తమ్ముడు వాకిటి బాలరాజుకు నగదును అందజేశారు.అలాగే చిన్నమందడి గ్రామంలో అనారోగ్యంతో ఇటీవల మృతిచెందిన రామలక్ష్మమ్మ కుటుంబ ఆర్థిక పరిస్థితిని టీఎంఆర్ యువసేన సభ్యుల ద్వారా తెలుసుకున్న ఎంపీపీమేఘారెడ్డి రూ.5వేల పంపడంతో స్థానిక ఉపసర్పంచ్ డి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో మృతురాలు కుమారుడికి రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో సురేష్‌గౌడ్,ఎం.రమేష్, గోవిందు, మహేష్, పానుగంటి కృష్ణ, కొమ్ము కృష్ణ తదితరులు ఉన్నారు.

చిన్నమందడిలో రామలక్ష్మమ్మ కుమారుడికి ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి

లైఫ్ ఛేంజ్ ఫౌండేషన్ టీం ఆధ్వర్యంలో అవగాహన

ఇటిక్యాల,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాలలో ఈతకు వెళ్లి చిన్నారుల ప్రాణాలు పోతున్న తల్లిదండ్రులకు ఏ మాత్రం భయం లేకుండా పోతుందని ప్రతి ఒక్క తల్లిదండ్రులు పిల్లలపై జాగ్రత్తలు తీసుకోవాలని లైఫ్ ఛేంజ్ ఫౌండేషన్ ఫౌండర్ పరశురాముడు సూచించారు. గురువారం మండల పరిధిలోని కొండేరు గ్రామంలో లైఫ్ ఛేంజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫౌండర్ పరశురాముడు మాట్లాడుతూ ప్రతిరోజు ఎక్కడో ఒకచోట న్యూస్ పేపర్, వాట్సాప్, సోషల్ మీడియాలో ఈతకు వెళ్లి పిల్లలు మృతి చెందారని వార్తలు వస్తున్నా తల్లిదండ్రులు తమ పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని పిల్లలను ఒంటరిగా బయటకు పంపవద్దని ప్లిలల విషయంలో జాగ్రత్తలు పాటించాలని వివరించారు. అదేవిధంగా బాలకార్మికులను బాల్య వివాహాలను నిర్మూలించాలని అందుకు ప్రభుత్వ టోల్‌ఫ్రీ నంబర్లను సద్వినియోగం చేసుకోవాలని ఆపదలో ఉన్నపిల్లల కోసం1098, పోలీస్ సిబ్బంది కొరకు 100, అంబులెన్స్ 108, మహిళల సమస్యల కొరకు 181 వంటి టోల్‌ఫ్రీ నంబర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. షీటీమ్స్,భరోసా, సచ కేంద్రాల మహిళల సంరక్షణ కొరకుపని చేస్తున్నాయని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లైఫ్ ఛేంజ్ ఫౌండేషన్ ఫౌండర్ పరశురాముడు, అంగన్‌వాడి టీచర్స్, ఆశ వర్కర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కొండేరులో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న లైఫ్ ఛేంజ్ ఫౌండేషన్ టీం సభ్యులు

ఉద్యోగం లేదు.. నిరుద్యోగ భృతి లేదు

వనపర్తి టౌన్,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: ఉద్యోగం, నిరుద్యోగ భృతి రెండు లభించక నిరుద్యోగులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ విమర్శించారు. గురువారం వనపర్తి సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ భృతి నెలకు రూ.3116 ఇస్తామని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ ఇంతవరకు అది అమలు చేయకపోవడం దారుణమని ఆయన అన్నారు. హామీ ఇచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడిచినా ఆ ఊసే లేదని అన్నారు. ఎన్నికలకు మరో ఆరు నెలలే గడువుందని, ఇంకెప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆశ చూపి నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. 80వేలకు పైగా ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి ఆశలు రేపారని ప్రశ్నాపత్రాల లీకేజీతో నీరు కార్చరన్నారు. ఎన్నికల నాటికి ఉద్యోగాల భర్తీ పూర్తవుతుందన్న నమ్మకం లేదని అన్నారు. వివిధ ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసుకున్న 12లక్షల మందికైనా ఉద్యోగ నియామకాల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు నెలకు రూ.3116 భృతి ఇవ్వాలని ఆయన కోరారు. నరేంద్రమోదీ ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారని, విమర్శించారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా దేశభక్తి, మతం పేరుతో నిరుద్యోగులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో సుమారు 19లక్షల ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని చెబుతున్నారని భర్తీ మాత్రం చేయడం లేదని అన్నారు. నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లిన ప్రభుత్వాలకు నిరుద్యోగులు గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ డివిజన్ కార్యదర్శి గోకం వంశీ, నాయకులు భానుసాగర్, ఖాజ, భాను, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎం.డి.కుతుబ్

రేషన్ డీలర్లకు రూ.30వేల గౌరవ వేతనం ఇవ్వాలి

వీపనగండ్ల,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన రేషన్ డీలర్ల సమావేశానికి వీపనగండ్ల మండల కేంద్రం నుండి రేషన్ డీలర్లు బయలుదేరారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు బసవరాజ్ గౌడ్ మాట్లాడుతూ రేషన్ డీలర్లకు కనీస వేతనం రూ.30వేలుఇవ్వాలని వారు కోరారు. రేషన్ డీలర్స్‌కి ఎలాంటి ఆదాయం లేకపోవడం వలన ఆర్థికఇబ్బందులకు గురవుతున్నామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తమ సమస్యలను అర్థం చేసుకొని గౌరవ వేతనం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి

- రోడ్డు ప్రమాదాలు నివారించడానికి మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- జిల్లా పోలీసు అధికారులకు పలు సూచనలు చేసిన వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

వనపర్తి క్రైమ్,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: రోడ్డు భద్రత-అవగాహన గురించి డీజీపీ అంజని కుమార్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా నుండి ఎస్పీ రక్షిత కె మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, అతివేగం, మొబైల్ ఉపయోగిస్తూ డ్రైవింగ్, ట్రిబుల్ రైడింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. బ్రీత్ అనలైజర్ టెస్ట్ ప్రతిరోజు సాయంత్రం, రాత్రి తప్పకుండా చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు, రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని, రహదారులపై వాహనదారులు ప్రయాణిస్తున్నప్పుడు ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ సైన్ బోర్డును గమనిస్తూ వెళ్లాలని ఆమె సూచించారు. వాహనదారులు రోడ్డుపై వెళ్తున్నప్పుడు పరిమిత వేగంలో వెళ్లాలని, ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, కార్లల్లో పయనిస్తున్నప్పుడు సీటు బెల్టు ధరించాలని తెలిపారు. రహదారి పైకి వెళ్లే సమయంలో, జాతీయ రహదారి క్రాస్ చేసే సమయంలో మరింత జాగ్రత్త వహించాలని, చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, ప్రతి ఒక్కరు వాహనాలకు సంబందించిన ధృవపత్రాలు, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్లు కలిగి ఉండాలని

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎస్పీ రక్షిత కె మూర్తి, జిల్లా పోలీసు అధికారులు

ఆమె తెలిపారు. పై నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు అధికారులకు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్, వనపర్తి డీఎస్పీ ఆనంద్ రెడ్డి, డీసీఆర్‌బీ ఎస్సై వెంకటేష్‌గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలి

- రోడ్డు భద్రతా నియమాలపై వీడియో కాన్ఫరెన్స్

మక్తల్,ఏప్రిల్ 27 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనికుమార్, రైల్వేస్ సెంట్ రోడ్ సేఫ్టీ అధికారి ఎడిజిపి శివధర్‌రెడ్డి ఐపిఎస్, ఎడిజిపి సంజయ్‌కుమార్ జైన్ ఐపిఎస్ కమిషనర్లకు, అన్ని జిల్లాల ఎస్పీలకు రోడ్డు ప్రమాదాలు, రోడ్డు భద్రత నియమాలపై గురువారం విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారిగా రోడ్డు ప్రమాదాలు, రోడ్డుప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొదలగు విషయాల గురించి జిల్లాల ఎస్పీలను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ రహదారి భద్రతపై సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో జిల్లా రహదారి భద్రత కమిటీలు, ప్రతి మూడు నెలలకు ఒకసారి కమిటి మీటింగ్ నిర్వహించాలని, రహదారి భద్రత ప్రమాణాలను మెరుగుపరచాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని, రోడ్డు నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పలు సూచనలు

విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎస్పీ

ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఎస్పీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో నేషనల్ హైవేలు ఎన్‌హెచ్ 167, ఎన్‌హెచ్ 150, ఎన్‌హెచ్ 17ఎన్, మొత్తం 80కి.మీ. ఉన్నాయి. స్టేట్ హైవేలు ఎస్‌హెచ్ 38కి.మీ. ఉన్నాయి. జిల్లాలో ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు నివారించడానికి బ్లాక్ స్పాట్స్, యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాస్‌ను గుర్తించడం జరిగింది. నారాయణపేట జిల్లాలో ఎలాంటి బ్లాక్ స్పాట్స్‌లేవని, మరికల్ సర్కిల్ పరిధిలో 9, మక్తల్ సర్కిల్లో 18ను మొత్తం 27 యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాస్ గుర్తించి సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్‌సైన్ బోర్డులు, బరికేట్స్, బోల్లర్డ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. వీటితోపాటు యాక్సిడెంట్స్ నివారణకు ఆకస్మిక వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎన్‌హెచ్ 167పై వేగ నియంత్రణ గురించి స్పీడ్ గన్‌తో జరిమానాలు విధించడం జరుగుతుందని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సైలు,పోలీసు కళాబృందం, షీటీమ్స్ ద్వారా రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహనకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మైనర్ డ్రైవింగ్,డ్రంక్ అండ్ డ్రైవింగ్ చేసిన వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని అలాగే జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణ గురించి ప్రత్యేకంగా ఒక ఆర్ఎస్ఐ, 8మంది పిసిలతో ట్రాఫిక్ వింగ్‌ను ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చేస్తూ అవగాహన కార్యక్రమాలు, ఎన్‌ఫోర్స్‌మెంటన వర్క్ నిర్వహించం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో డిసిఆర్‌బి, ఐటికోర్ స్టాఫ్ పాల్గొన్నారు.

వరి పంటలో రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- సింగిల్ విండో ఛైర్మన్ జంబుల హనుమంత్‌రెడ్డి
- వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో ఛైర్మన్

లింగాల,ఏప్రిల్27 ప్రభాతవార్త: నాణ్యత ప్రమాణాలతో కూడిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సింగిల్ విండో ఛైర్మన్ జంబుల హనుమంత్‌రెడ్డి కోరారు. గురువారం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అంబట్‌పల్లి ఆధ్వర్యంలో అంబట్‌పల్లి, లింగాల కొనుగోలు కేంద్రాలను సర్పంచ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో ఛైర్మన్ జంబుల హనుమంత్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని 3800ల ఎకరాల్లో వరి పంటను సాగు చేశారని తెలిపారు. కొంతమంది రైతులు వరికోత కోశారని, వారం, పది రోజుల్లో వరిపంటను కోత కోస్తారని, వారం పదిరోజులలో వరిపంటను కోత కోస్తారని కోతకోసిన అనంతర వరిధాన్యాన్ని కల్లాలలో ఆరబెట్టిన తరువాత కనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఎ రకానికి మద్దతు ధర రూ. 2060 ప్రకటించిందని, గ్రేడ్ బి రకానికి మద్దతు ధర రూ. 2040 ప్రకటించిందని తెలిపారు. రైతులు ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని విక్రయించాలని దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ వెంకటగిరి, సింగిల్ విండో డైరెక్టర్ శంకర్‌నాయక్,

లింగాలలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సింగిల్‌విండో ఛైర్మన్, సర్పంచ్

బాలరాజుగౌడ్,నరసింహ, రాజు,చంద్రయ్య,బిఆర్ఎస్ నాయకులు ఎల్లేష్,మల్లేష్, ఆంజనేయులు,పోల శ్రీనివాసులు, మాకం ప్రదీప్, బాత్క శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ముందస్తు ప్రణాళికలు సంసిద్ధం చేయాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: ప్రాథమిక, ప్రాథమికొన్నత స్థాయిలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ డీఈఓను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జూన్ 12 నుంచి ప్రారంభం కానున్న విద్యా సంవత్సరంలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. 5 నుంచి 9వ తరగతి విద్యార్థులకు గణితంలో కూడికలు, తీసివేతలు, గుణకారం, భాగహారం సులభంగా చేయగలిగే విధంగా వర్క్‌షీట్స్‌లను చేయించి ప్రతి విద్యార్థివారంలో రెండు రోజులు పరీక్షలు రాసే విధంగా చూడాలన్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థికి చతుర్విధ ప్రక్రియలు చేయగలిగే విధంగా నిపుణులతో తయారు చేయించిన వర్క్ షీట్‌ను అవసరమైన మేరకు ముద్రించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకుఉపాధ్యాయులకు శిక్షణకార్యక్రమం ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో సర్వశిక్షా అభియాన్ కోఆర్డినేటర్ వెంకటయ్య, జీ.సీ.డీ.ఓ సూర్య చైతన్య తదితరులు పాల్గొన్నారు.

వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకోండి

- కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్‌రెడ్డి

నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: నియోజకవర్గంలో వడగండ్ల వాన కురిసి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని చేతికొచ్చిన పంటలు పూర్తిగా నీలమట్టమయ్యాయని వరి పంటలను కోసి ఆరబెట్టడం జరిగిందని ప్రభుత్వం చేతకానితనం వల్ల వరి కొనుగోలు కేంద్రాలు నామ మాత్రంగా ప్రారంభించడం జరిగిందని పూర్తిగా ప్రతి సెక్టార్‌లో వరి కొను గోలు కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. నియోజకవర్గంలో రోజు రోజుకు అవినీతి రాజ్యమేలుతుందని ఎక్కడ పడితే అక్కడ మాఫియా చెలరేగి పోతుందని రైతులను ఆదుకోవాల్సిన రాజకీయ నాయకుడు కనీసం ఏ గ్రామంలో కూడా తిరిగి ఏఏ రైతు పంట ఎంత నష్టపోయిందో కూడా తెలు సుకోలేని దుస్థితిలో ఉన్నారని అన్నారు. నియోజకవర్గంలో భారీవర్షాలు కురిసి చివరకు పంట పొలాల నేటమట్టమయ్యాయని అలాంటి రైతులందరిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని లేని ఎడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రశాంత్‌రెడ్డి అన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఛైర్‌పర్సన్

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త : దాతలు సేవా గుణాన్ని చాటుకుంటూ స్ఫూర్తిగా నిలువా లని మున్సిపల్ ఛైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మి అన్నారు. గురు వారం మున్సి పాలిటీ పరిధి లోని పాతబజార్ గాంధీ చౌరస్తా వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. దాతలు ముందుకొచ్చి మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రయాణికులు, బాటసారుల దాహార్తిని తీర్చాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉమాశంకర్ గౌడ్, సుంకసారి రమేశ్,బుక్క మహేశ్,బీఆర్ఎస్ నాయకులు దోరెపల్లి రవీందర్, టైగర్ నర్సింహులు,కోనేటి నర్సింహులు, ఆనంద్ పాల్గొన్నారు.

చిన్నారులు, బాలింతలు ప్రభుత్వం అందించే ప్రోత్సహకాలను సద్వినియోగం చేసుకోవాలి

కల్వకుర్తి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: కల్వకుర్తి మున్సిపాలిటిలోని 7వ వార్డు సుభాష్‌నగర్‌లోని అంగన్‌వాడీ పాఠశాలలో 3 సంవత్సరాల నుంచి 6 సంవత్సరాల పిల్లలకు ప్రీ స్కూల్ కార్యక్రమాలు, ఆటపాటల ద్వారా విద్య నిర్వహిస్తున్నట్లు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మావతి తెలిపారు. ప్రత్యేకంగా గర్భిణీ, మరియు బాలింతల కొరకు సీఎం కేసీఆర్ ఏర్పాటు చేసిన మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ద్వారా తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉచిత యూహెచ్‌టీ పాల సరఫరా చేస్తున్న పాల ప్యాకెట్లను చిన్న పిల్లలు, తల్లులకు పంపిణీ చేసే కార్యక్రమానికి కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు హాజరై అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారం సమయపాలనతో తినిపించడం ఎంతో ముఖ్యమని వివరించారు. పిల్లలు ప్రతి ఒక్కరు పోషకాహారం లోపం లేకుండా ఉండాలని మరియు చిన్న పిల్లలు 2,3 సంవత్సరాలు వయస్సులో చదవడం, నేర్చుకోవడం వల్ల పిల్లలు చదువుకునే వయస్సు వచ్చే వరకు చదువు పట్ల శ్రద్ధ చూపించాలన్నారు. గర్భిణీలకు

చిన్నారులకు పాల ప్యాకెట్లు అందజేస్తున్న కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు

పౌష్టికాహారం, బాలామృతం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుజానమ్మ, అలివేలు, విద్యావతి, సుజాత,పద్మ, బీఆర్ఎస్ నాయకులు రావుల చెన్నకేశవులు ఉన్నారు.

డిగ్రీ కళాశాలలో షీ-టీంపై అవగాహన సదస్సు

విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై రాము

వనపర్తి టౌన్,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో-ఎడ్) ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ అధ్యక్షతన వనపర్తి పోలీసులు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.ఎన్.శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా వనపర్తి ఎస్సై స్వాతి, రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్సై స్వాతి మాట్లాడుతూ 2014 సంవత్సరంలో అక్టోబర్ 24న స్నేహపూర్వక పోలీసింగ్ అనే నినాదంతో మహిళలకు పూర్తిగా సురక్షతమైన జీవితాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం షీ-టీం ఏర్పాటు చేసిందని అన్నారు. మహిళ భద్రత షీ-టీం ప్రధాన కర్తవ్యం అని తెలిపారు. మహిళలు ఎక్కడైనా వేధింపులకు గురైనచో 6303923211 నెంబర్ కు సంప్రదించాలని ఆమె తెలిపారు. బస్సులో ప్రయాణిస్తున్నప్పుడు ఎలాంటి వేధింపులకు గురైనచో బస్సు డ్రైవర్ కూర్చునే సీటు వెనక క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. తదనంతరం ఎస్సై రాము మాట్లాడుతూ ట్రాఫిక్ వయోలేషన్ పై అవగాహన కల్పిస్తూ మైనర్ పిల్లలు అనవసరంగా రూల్స్‌కు విరుద్ధంగా బైక్ రైడింగ్ చేయొద్దని అన్నారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, యువత ఎక్కువగా ఇంస్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లో అనవసరపు చాటింగ్ చేసి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. చదువుపై ఎక్కువ దృష్టి సాధిస్తూ తల్లిదండ్రులను గౌరవిస్తూ, సమాజానికి మంచి సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ సునిత బాయ్, దామ్‌సింగ్, రజిత, ఉమ నాగలక్ష్మి, రామకృష్ణ మూర్తి, ప్రదీప్, ఖాజ, కురుమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తాగునీరు అందించాలి

- సర్పంచ్ మధునాయుడు

ఇటిక్యాల,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీటి సరఫరాను అందించేందుకు గ్రామాలలో మిషన్ భగీరథ పైపులైన్ ఏర్పాటు చేయగా సక్రమంగా గ్రామంలో ఇంటింటికి మిషన్ భగీరథ తాగునీరు రావడం లేదని సర్పంచ్ మధునాయుడు సంబంధిత తాగునీటి శాఖ అధికారులకు వివరించారు. గురువారం మండల పరిధిలోని ధర్మవరం గ్రామ పంచాయతీలో సర్పంచ్ మధు నాయుడు, మిషన్ భగీరథ నీటిశాఖ అధికారులు నాగరాజు, వెంకట్ రాములు, రమేష్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మధునాయుడు మాట్లాడుతూ గ్రామంలో చాలా రోజులుగా మిషన్ భగీరథ నీరు ఇంటింటికి సరఫరా కావడం లేదని అదేవిధంగా గ్రామంలో 100 ఇండ్లకు మిషన్ భగీరథ సాగునీటి సరఫరా లేదని వెంటనే పరిష్కరించి గ్రామంలో అందరికి మిషన్ భగీరథ నీరు వచ్చేలా చూడాలని అసలే వేసవికాలం కావడంతో

మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడుతున్న సర్పంచ్ మధునాయుడు

తాగునీరు సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ అధికారుల దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ సిబ్బంది సాయితేజ, ఆంజనేయులు, భాష, యాదవ్ పాల్గొన్నారు.

అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి

- నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు

బాధితుడికి సీఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న ఎంపీ రాములు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు గాయపడిన క్షతగాత్రులకు, అనారోగ్య భారిన పడి చికిత్సలు చేయించుకోలేని అభాగ్యులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ఓసీని అందించి అభాగ్యులకు అండగా నిలుస్తోందని నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు పేర్కొన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని పదర మండల కేంద్రానికి చెందిన డి.లక్ష్మణ్ రాజుకు మంజూరైన రూ.50వేలు, చారకొండ మండలం జి.వెంకటమ్మకు మంజూరైన రూ.30వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీ రాములు బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి మహిళలకు, రైతులకు, క్షతగాత్రులను ఆదుకునేందుకు ఆర్థిక సహ యంతో పాటు సదుపాయాలను కల్పించి వారి కుటుంబానికి భరోసా కల్పి స్తోందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మరణం

- అడ్వకేట్ కొయ్యల శ్రీనివాసులు

రమేష్‌చంద్రకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

అచ్చంపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త: ప్రభుత్వాసుపత్రిలో ప్రసవం కోసం వెళ్లిన నిండు గర్భిణి మంజుల ఈ నెల 25న ఆసుపత్రిలో చేరగా రాత్రి వేళలో పురిటినొప్పులు రావడంతో సజావుగా కాన్పు చేయాల్సిన వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహించి తల్లిబిడ్డలను ప్రసవ వేదనలో ఇబ్బందులకు గురి చేసి ప్రసవం అనంతరం శిశువు మృతి చెందిందని కొయ్యల శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. నిర్లక్ష్యానికి కారణమైన వైద్యులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విధుల్లో ఉన్న వైద్యాధికారులు ప్రసవ సమయంలో లేకపోవడంతో స్టాఫ్ నర్సులతో కాన్పులు చేయించడ మేమిటని ఆయన ప్రశ్నించారు. అచ్చంపేట ప్రజలను పట్టించుకొని వైద్య యంత్రాంగం ఇలాంటి ఘటనలు ఎన్నో చోటు చేసుకుంటున్న పట్టించుకోని పాలక వర్గాలు నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించలేని సర్కార్ అని దుయ్యబట్టారు. ఈ సంఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ రమేష్‌చంద్రకు వినతి పత్రం అందించారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కల్వకుర్తి, ఏప్రిల్27 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని చైతన్య విద్యాలయం ఉన్నత పాఠశాలకు చెందిన 1998-99 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు గురువారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అలంకృత రిసార్ట్ కన్వెన్షన్‌లో చైతన్య విద్యాలయంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 23 సంవత్సరాల తర్వాత కలుసుకొని విద్యార్థి దశను గుర్తు చేసుకొని ఉల్లాసంగా ఉత్సాహంగా సందడి నిర్వహించారు. తమ చిన్న నాటి స్నేహితులతో ఒకరికొకరు తమ అనుభవాలను పంచుకొని పూర్వ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విద్యార్థులు ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ, జీవిత విశేషాలను ఒకరికొకరు చెప్పుకుంటూ ఆనందోత్సాహాలతో గడుపుకున్నారు.

ఘనంగా భగీరథ మహర్షి జయంతి

ఇటిక్యాల,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గురువారం భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకుని సగర సంఘం కోశాధికారి రవి ఆధ్వర్యంలో పలువురు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివినుంచి భువికి గంగను రప్పించిన మహానుభావుడని, భగీరథ మహర్షి పట్టుదలకు మారుపేరని అదేవిధంగా పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని ఎవరైనా కఠోర శ్రమతో విజయం సాధిస్తే భగీరథుడితో పోల్చుకుంటామని వారు గుర్తు చేశారు. అంతేకాక ప్రాణకోటికి నీటి కష్టాలు తీర్చిన మహనీయుడు భగీరథ మహర్షిఅని కొనియాడారు. కార్యక్రమంలో ఎర్రవల్లి నాయకులు పాల్గొన్నారు.

విఓఎలపై కక్ష్య సాధింపు తగదు

లింగాలలో మోకాళ్లపై నిరసన తెలుపుతున్న విఓఎలు

లింగాల,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం విఓఎలపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడడం తగదని విఓఎల సంఘం మండల అధ్యక్షురాలు సరస్వతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయం ముందు విఓఎల సమ్మె 11వ రోజు మోకాళ్లపై వినూత్నంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విఓఎల సంఘం మండల అధ్యక్షురాలు సరస్వతి మాట్లాడుతూ మేము (విఓఎ) 11 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కనికరించడం లేదని వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విఓఎల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా విఓఎలపై పని ఒత్తిడి తగ్గించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల విఓఎలు పాల్గొన్నారు.

105వ బూత్ అధ్యక్షుడిగా మహేష్

వనపర్తి టౌన్,ఏప్రిల్ 27 ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలోని గాంధీనగర్ లో 105 బూత్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఓబీసీ మచ్చ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు పిక్కిలి రాములు, యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రాజశేఖర్ గౌడ్‌లు పాల్గొని బూత్ అధ్యక్షునిగా మహేష్ నుఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు, యువకులు సందీప్‌నాయుడు,లోకేష్ నాయుడు, శ్రీకాంత్, ఆంజనేయులు, పోతులపల్లి ఆంజనేయులు, రాజేష్, భరత్, శివలు పాల్గొన్నారు.